మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి వరం : ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి



కళ్యాణలక్ష్మి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

**చిన్నచింతకుంట, మే 27 ప్రభాతవార్త :** పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు వరంలాంటివని దేవరకద్ర మ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం దమగ్నాపూర్ గ్రామంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చిన్న చింతకుంట కౌకుంట్ల మండలాలకు చెందిన కళ్యాణ లక్ష్మిషాది, ముబారక్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని పనిచేస్తుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని ఆర్థిక ఇబ్బందులు ఉన్న నెరవేరుస్తున్నామని తెలిపారు. ప్రతి పథకం అర్హులైన వారికే అందజేస్తున్నమన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలని ఆయన కోరారు. గ్రామ అభి వృద్ధి జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ఆపద సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో దోహ దపడుతుందన్నారు. మండలంలోని 33 మంది కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్ , సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే జిఎంఆర్ దంపతులకు వివాహవార్షికోత్సవ శుభాకాంక్షలను తెలిపారు .ఈ కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి ,సిసి కుంట, కౌకుంట్ల మండల పార్టీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, విండో చైర్మన్ సురేందర్ రెడ్డి, నాయకులు భాస్కర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటేష్ ,వెంక టేష్ ముదిరాజ్, కృష్ణ కుమార్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, గంజి బాలరాజ్, గూడూరు శేఖర్ ఆయా గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విత్తన దుకాణాలపై
# కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



ఫర్టిలైజర్ షాపులో స్టాక్ రికార్డులను తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 27 ప్రభాతవార్త:**విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందుల షాప్‌లను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ క్రమంలో దుకాణంలో అందుబాటులో ఉన్న విత్తనాలు, ఎరువులు, రైతులకు విక్రయిస్తున్న తీరును, రిజిస్టర్ నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని, మోసపూరితంగా విత్తనాలు విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలో విత్తనాల సరఫరా, నాణ్యతపై నియంత్రణ కోసమై విత్తనాలు, ఎరువులు, క్రిమి సంహరక మందులు, నిల్వల వివరాలు, నాణ్యత ప్రమాణాలు, ధరల పట్టికలు పరిశీలించారు. కచ్చితంగా ఈ పాస్ ద్వారానే విక్రయించాలని, ఎంఆర్‌పి ధరకే ఎరువులను విక్రయించాలని లేనిచో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రైతులకు ఎరువులను అధిక ధరలకు అమ్మితే, కల్తీ ఎరువులను సరఫరా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎరువుల షాపులలో లైసెన్స్, స్టాక్ రిజిస్టర్, బిల్ రిజిస్టర్, యూరియా, డిఏపి, తదితర పురుగుల మందులు ఫర్టిలైజర్స్ స్టాకులను సీడ్స్ డీలర్స్ పక్కాగా మెయింటైన్ చేయాలని, లేనిపక్షంలో సంబంధిత వారిపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అన్నారు, వ్యవసాయ అధికారుల నిబంధనలను తూచ తప్పకుండా దుకాణదారులు అమలు చేయాలని, మండల గ్రామస్థాయిలలో ప్రత్యేక స్పెషల్ టాస్క్ ఫోర్స్ కమిటీలు నిరంతరం నిఘా, తనిఖీలు చేయడం జరుగుతుందని, రైతులు ఎటువంటి సందేహాలకైనా స్థానిక వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

## శ్రీ కురుమన్న కొండకు
# పోటెత్తిన భక్తజనం



స్వామివారిని దర్శించుకున్న భక్తులు

**చిన్న చింతకుంట, మే 27 ప్రభాతవార్త :** పల్లె ప్రజల ఆరాధ్య దైవంగా కొలవబడుతూ పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి పుణ్యక్షేత్రానికి భక్తులు భారీగా తరలివచ్చారు. మంగళవారం అమావాస్య కావడంతో జిల్లా నలుమూలల నుంచే కాకుండా పల్లె ప్రాంతాల నుంచి ఆటోలు, ద్విచక్ర వాహనాలు, కాలినడకన స్వామి కొండకు ఉదయాన్నే చేరుకున్నారు. కొండ దిగువన స్వామివారి పుష్కరిణిలో పుణ్య స్నానాల ఆచరించి స్వామివారి ప్రధాన మెట్ల గుండా క్యూ లైన్లలో బారులు తీరి స్వామివారి ప్రధానాలయంలో కొలువైన శ్రీ కురుమూర్తి స్వామిని కన్నులారా వీక్షించి గోవిందా గోవిందా కురుమూర్తి వాసా గోవిందా నామస్మరణలతో కురుమతి గిరులు పులకరించాయి. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. ఉద్దాల మండపంలోని స్వామివారిని పాదుకలను తాకి భక్తులు పునీతులయ్యారు. అధిక ధరలకు టెంకాయ భక్తుల అసహన కొండ దిగువన టెంకాయల విక్రయ కేంద్రం వద్ద భక్తులకు రూ.25 కు టెంకాయ, ఊది బత్తీలు, కుంకుమ కలిపి ఇవ్వాలి కానీ గుత్తేదారు రూ. 30 ఒక టెంకాయ మాత్రమే ఇస్తూ భక్తులను దోపిడీ చేస్తున్నారు. ప్రతి అమావాస్యకు ఇలా అధిక ధరలకు అమ్ముతున్న దేవస్థాన అధికారులు మాత్రం పట్టించుకోలేదని భక్తుల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దేవాదాయ, ధర్మాదాయ శాఖ నిర్ణయించిన ధరలకు ఒక్క టెంకాయ రూ. 25 విక్రయించేలా దేవస్థాన అధికారులు చూడాలని భక్తులు కోరుతున్నారు.

# కేంద్ర పథకాలు లబ్ధిదారులకు చేరాలి

**కేంద్ర ప్రభుత్వం నిధులతో అమలు చేస్తున్న పథకాలపై**

**విస్తృత అవగాహన కలిగించాలి**

**దిశ సమావేశంలో మహబూబ్ నగర్ ఎంపి డి.కె.అరుణ**



మాట్లాడుతున్న మహబూబ్‌నగర్ ఎంపీ డికే అరుణ



హాజరైన అధికారులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 27 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం నిధులతో వివిధ శాఖల అమలు చేస్తున్న అభివృద్ధి పనులు,పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన లబ్ధిదారులకు చెరే విధంగా అధికారులు సక్రమంగా అమలు చేయాలని మహబూబ్ నగర్ ఎం పి., దిశ చైర్ పర్సన్ డి కే.అరుణ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) లో జిల్లా అభివృద్ధి,పర్యవేక్షణ కమిటీ(దిశ) ఎంపి డి.కె అరుణ అధ్యక్షతన నిర్వహించి జిల్లాలో కేంద్రం అమలు చేస్తున్న వివిధ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలు సమీక్షించారు. కేంద్రం ప్రభుత్వం నిధులతో రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులతో వివిధ పథకాలు ఎటువంటి లోపాలు లేకుండా నిరుపేదలకు,సన్న,చిన్న కారు రైతులకు ప్రయోజనం కలిగేలా పర్యవేక్షించి పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. ఈ సమావేశం వ్యవసాయ శాఖ,వైద్య ఆరోగ్య శాఖ, మార్కెటింగ్, విద్యాశాఖ,విద్య సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ,పౌర సరఫరాల శాఖ, పశు సంవర్ధక శాఖ,అటవీ శాఖ,విద్యుత్ శాఖ,మహిళా శిశు సంక్షేమం,గిరిజన అభివృద్ధి శాఖల ద్వారా అమలు చేస్తున్న వివిధ పథకాలు సమావేశంలో సమీక్షించారు. రాష్ట్రీయ కృషి వికాస్ యోజన ద్వారా వ్యవసాయ యంత్రీకీకరణ పరికరాలు 50 శాతం సబ్సిడీ పై పంపిణీ చేయుటకు 252 యూనిట్‌లకు రూ.72 లక్షల 20 వేల రూ.లు నిధులు కేటాయించినట్లు జిల్లా వ్యవసాయ అధికారి వివరించారు. ఇందులో 13 రకాల వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఇందులో జనరల్ కేటగిరికి 53,65,548,ఎస్.సి. 11,05,852, ఎస్‌టికి 6,48,700 రూ.లు కేటాయింపు చేశారని తెలిపారు. ఈ పథకం కింద రైతులను ఏ విధంగా ఎంపిక చేస్తారని ఎంపి అడిగారు. దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు వ్యవసాయ అధికారి వివరించారు. ఎంపి డికె అరుణ మాట్లాడుతూ పథకంపై అర్హులైన లబ్దిదారులను ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఎటువంటి రాజకీయ జోక్యం, ఒత్తిడులు లేకుండా ఎంపిక చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ స్పందిస్తూ మండల స్థాయిలో,జిల్లా స్థాయిలో ఎంపిక కమిటీ లు ఏర్పాటు చేయాలని, మండల స్థాయిలో పరిశీలన తర్వాత జిల్లా కమిటీకి ఎంపికకు పంపాలని ఆదేశించారు. ఈ పథకం కింద అర్హులైన పేదలకు లబ్ధి కలగాలని అన్నారు. రాజకీయ జోక్యం లేకుండా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుసరించి మండల కమిటీలను ఏర్పాటు చేసి దరఖాస్తులు పరిశీలన చేసి జిల్లా స్థాయి కమిటీకి ఎంపిక కు పంపాలని అన్నారు. మండలం వారీ జాబితా పంపించాలని అన్నారు.జాతీయ అయిల్ సీడ్ మిషన్ కార్యక్రమం కింద వంట నూనెల ఉత్పత్తికి 202526 నుండి వేరు శెనగ సాగుకు కేంద్రం ప్రభుత్వం అమలు చేస్తుందని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు. వంట నూనెల దిగుమతులను తగ్గించి,విదేశీ మారక ద్రవ్యం ఆదా చేసి దేశీయంగా వంట నూనెల ఉత్పత్తికి ఈ కార్యక్రమం అమలు చేస్తుందని అన్నారు. జిల్లాలో 1250 ఎకరాల్లో 3 సంవత్సరాలు పాటు రైతు ఉత్పత్తి సంఘాల ద్వారా వేరు శెనగ సాగు చేయటానికి రెండు సంస్థల్లను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపి డికె అరుణ మాట్లాడుతూ జిల్లాలో వరి తర్వాత ఎక్కువగా పత్తి సాగు చేస్తారని, ప్రత్యామ్నాయ పంటల సాగు కింద భూ సారం పెరిగేందుకు డిమాండ్ ఉన్న వేరుశెనగ పంట ద్వారా పల్లి నూనె ఉత్పత్తికి ప్రాధాన్యం ఇచ్చి ప్రోత్సహించాలని అన్నారు. వ్యవసాయ రంగంలో నూతన ధోరణులు,సాగు యాజమాన్య పద్ధతులు గురించి రైతులకు అవగాహన సదస్సులు ద్వారా అవగాహన కలిగించాలని వ్యవసాయ అధికారికి సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా, మెదడు వాపు నియంత్రణకు దోమలు పెరగకుండా పారిశుద్ధ్యం, నీరు నిలువ లేకుండా తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. వర్షాకాలంలో తగిన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ నెలాఖరు వరకు వర్షాకాలంలో వచ్చే వ్యాధుల నియంత్రణకు పెద్ద ఎత్తున పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో బాగంగా చెత్త తొలగించడం, మురుగునీరు నిల్వ లేకుండా డ్రైన్‌లు,మంచి నీటి సోర్స్ వద్ద నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. క్యాన్సర్ వ్యాధి నివారణకు ముందుగానే గుర్తించి వైద్యచికిత్స అందించేందుకు క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులపై విస్తృత ప్రచారం గావించి పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ముఖ్యంగా ప్రతి 15 రోజుల కొక సారి గ్రామ మహిళా సంఘాల సమావేశంలో డిఆర్‌డిఏ సమన్వయంతో మెడికల్ ఆఫీసర్,ఆశా, ఏఎన్‌ఎంలు అవగాహన కలిగించి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించే తగు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగేలా సి.సెక్షన్ తగ్గించేలా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. .మధ్యాహ్న భోజన పథకం, సమగ్ర శిక్ష కార్యక్రమాలు సమీక్షించారు. జిల్లాలో యాసంగి ధాన్యం సేకరణ సమీక్షించారు ధాన్యం సేకరణ సాఫీగా నిర్వహించాలని,ధాన్యం సేకరణలో మహిళా సంఘాలకు వచ్చే కమిషన్ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో –మిగతా4లో..

# పట్టుదలతో చదివితే ఎంతటి లక్ష్యాన్నైనా చేరుకోవచ్చు



ప్రశంసా పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే

**నారాయణపేట టౌన్, మే 27 ప్రభాత వార్త :** ప్రతి విద్యార్థి గోల్ ఏర్పాటు చేసుకొని లక్ష్య సాధనతో ముందుకు సాగితే అనుకున్న గమ్యాన్ని సులభంగా చేరుకోవచ్చని ఎమ్మెల్యే డా. పర్ణిక రెడ్డి, మేపా రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ అన్నారు. మంగళవారం నారాయణపేట పట్టణంలో ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ నారాయణపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ముదిరాజ్ అభినందన సన్మానోత్సవం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులకు హాజరై వారు మాట్లాడుతూ పట్టుదల ఉంటే ఎంతటి కష్టాలు ఉన్నా అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చు అన్నారు. చదువుకు పేదరికం అడ్డుకాదన్నారు.పిల్లలను చదివించడంలో తల్లిదండ్రులపాత్ర ఎంతో ముఖ్యమన్నారు.తల్లిదండ్రులకు ఎన్ని కష్టాలు ఉన్నా పిల్లలను విద్యారంగంలో ప్రోత్సహించాలన్నారు. అభివృద్ధి చెందాలంటే విద్యతోనే సాధ్యమన్నారు. ముదిరాజుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.జిల్లావిద్యాశాఖ అధికారి మాట్లాడారు అనంతరం పదవ తరగతి ఇంటర్మీడియట్ ఫలితా ల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎమ్మెల్యే సన్మానించి ప్రశంసా పత్రాలను అందజేశారు. అదేవిధంగా ఇటీవల డాక్టరేట్ అవార్డు పొందిన కాకర్ల భీమయ్య ముదిరాజ్ అభినం దిస్తూ శాలువాతో సన్మానించారు.

**రాజ్యాధికారమే లక్ష్యంగా ముదిరాజులు ముందుకు సాగాలి**

ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజులంతా ఐక్యంగా ఉండి రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు సాగాలని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్‌తో బాటు ముదిరాజ్ –మిగతా4లో..

# వనమహోత్సవానికి సన్నద్ధం కావాలి

**జిల్లాలో 58 లక్షల మొక్కలు నాటాలి : మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్ర బోయి**



**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 27 ప్రభాతవార్త:** ప్రభుత్వం నిర్దేశించిన విధంగా జూన్ మొదటి, లేదా రెండవ వారంలో చేపట్టే వన మహోత్సవం కార్యక్రమానికి అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. మంగళ వారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వన మహోత్సవం కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. జిల్లాలో వివిధశాఖల ద్వారా 58లక్షల మొక్కలు లక్ష్యంగా నిర్ణయించి మొక్కలు నాటాలని నిర్ణయించినట్లు తెలిపారు. ప్రజా ప్రతినిధులు, ప్రజలను భాగస్వామ్యం చేయాలని, మండలంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఆయా శాఖలు మొక్కలు నాటేందుకు సైట్ లు ఎంపిక చేసి టిజిఎఫ్‌ఎంఎస్ సైట్‌లో అప్లోడ్ చేయాలని అన్నారు. మొక్కల పంపిణీ కో సం నర్సరీలలో సరిపడా మొక్క లు అందుబాటులో ఉంచాలని, పంపిణీ చేసే ప్రతి మొక్కను నాటి కాపాడుకునేలా చూడాలన్నారు. పూర్తి స్థాయి లక్ష్యానికి అనుగుణంగా జిల్లాలో మొక్కల పెంపకం జరగాలన్నారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవె న్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, డిఎఫ్ఓ సత్య నారాయణ, డిఆర్‌డిఓ నర్సింహులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో నామినేటెడ్ పదవుల జోష్

**మంత్రితో భేటీ అవుతున్న ఆశావాహులు**



కార్యకర్తలతో సమాలోచనలు జరుపుతున్న మంత్రి జూపల్లి

**వీపనగండ్ల .మే 27 ప్రభాతవార్త :** ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆదేశానుసారం కొల్లాపూర్ నియోజక వర్గంలోని వీపనగండ్ల పానగల్ చిన్నంబావి మండలాలలో నామినేటె డ్ పదవుల కోసం ఎక్సైజ్ మరియు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో భేటీ అవుతూ కార్యకర్తల్లో జోష్ పెరుగుతుంది.మంత్రి ఆశీస్సులతో ఎవరికి ఈ నామినేటెడ్ పదవులు ఆశిస్తాయని ఆశావా హులు వేచి చూస్తున్నారు అంతేకాక సార్ కోసం గత ఎన్నికలలో కృషిచేసిన కార్యకర్తలు మాకు వస్తది అని ఒకరికి ఒకరు అనుకుంటూ మంత్రి ముందు మాట్లాడలేక కొందరు నిస్సహితగా ఆయన వైపు వేచి చూస్తున్నారు అయితే వనపర్తి జిల్లాలోని ఈ మూడు మండలా లలో కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి కమిటీలను నియమించే విధం గా ఇటీవలనే హై కమాండ్ ఆదేశానుసారం కమిటీలు ఏర్పాటు చేసేటందుకోసం కసరత్తు ప్రారంభించిన మంత్రి జూపల్లి కృష్ణారావు ఒక్కొక్క పేర్లను తీసుకుంటూ పరిశీలనలో ఉంచినట్లుగా తెలిసింది అందులో భాగంగానే ప్రతి గ్రామానికి పార్టీ పదవితో పాటు ఒక నామినేటెడ్ పదవిని ప్రభుత్వం వైపు నుండి కూడా ఇవ్వాలి అనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తుంది అందులో భాగంగానే కొల్లాపూర్ మార్కెట్ కమిటీ లో వీపనగండ్ల పాన్గల్ చిన్నంబావి మండలాలు వనపర్తి జిల్లాలో ఉండటం వల్ల ఈ మూడు మండలాలకు ప్రత్యేకం గా మార్కెట్ కమిటీని ఏర్పాటు చేయాలని – మిగతా4లో..

# వడ్లు వర్షానికి తడిచిపోకుండా జాగ్రతలు తీసుకోవాలి

**ఐ.కే.పి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

**వనపర్తి క్రైమ్,మే 27 ప్రభాతవార్త :** కొనుగోలు కేంద్రాల్లో ఉన్న వడ్లు వర్షానికి తడిచిపోకుండా జాగ్రతలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం గోపాల్ పేట మండలంలోని ఎదుట్ల గ్రామ ఐకేపి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. అకస్మాత్తుగా వర్షాలు పడుతున్నందున కొనుగోలు కేంద్రంలో వడ్లు తడిచిపోకుండా టార్పాలిన్‌లు కప్పి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తేమశాతం సరిపోయిన వడ్లు త్వరగా తూకం చేసి లారీల్లో ఎక్కించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లారీలు ఎక్కువగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని హమాలీల సంఖ్య పెంచి ధాన్యం త్వరగా తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని సివిల్ సప్లై అధికారిని ఆదేశించారు. మండలంలో ఇంకా వరి కోతలు జరుగుతున్నాయని రైతులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అనంతరం కలెక్టర్ గోపాల్ పేట మండలంలోని ఆధునిక వ్యవసాయ గోదాములను సందర్శించారు. గోదాములో పడి ఉన్న పాత గన్ని బ్యాగులను తరలించి గోదాం ఖాళీ చేయించాలని పౌర సరఫరాల అధికారులను ఆదేశించారు. ధాన్యాన్ని త్వరగా తరలించడం, ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లతో మాట్లాడి జాప్యం లేకుండా చూడాలని సివిల్ సప్లై అధికారిని ఆదేశించారు. సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, గోపాల్ పేట తహసిల్దార్ పాండు నాయక్ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# తీర్థ యాత్రలకు వెళ్ళే వారికోసం రైల్వేశాఖ ప్రత్యేక రైళ్ల ఏర్పాటు

**ఐఆర్‌సిటిసి టూరిజం జాయింట్ జనరల్ మేనేజర్ డిఎస్‌జిపి కిషోర్**



**వనపర్తి క్రైమ్,గద్వాల,మే 27 ప్రభాతవార్త :** తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం జూన్ 14 వ తేదీ నుండి జూలై 13వ తేదీ వరకు రెండు ప్యాకేజీలుగా ప్రత్యేక రైళ్లను హైదరాబాద్ నుండి ప్రారంభిస్తున్నట్లు ఐఆర్‌సిటిసి టూరిజం జాయింట్ జనరల్ మేనేజర్ డిఎస్‌జిపి కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. యాత్రకి సంబంధించిన వివరాలు వెల్లడించారు. ప్యాకేజీ 1: (గంగా రామాయణ పుణ్య క్షేత్ర యాత్ర ఎస్‌సిజడ్‌జిబి 44) ఈ యాత్రలో (కాశీ)వారణాసి, అయో ధ్య, నైమిశారణ్య, ప్రయాగరాజ్, శృంగవర్పూర్ ప్రాంతాలు దర్శించవచ్చు. ఈ యాత్ర జూన్ 14వ తేదీన ప్రారంభమై 22వ తేదీ వరకు ఉంటుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర రూ.16200, 3 ఏసీ ధర 26500, 2 ఏసీ ధర 35000 ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్,భువనగిరి,జనగాం, కాజీపేట, వరంగల్, మహబూబాద్, డోర్నకల్, ఖమ్మం, మధిర, విజయవాడ, ఏలూరు రాజమండ్రి, సామర్లకోట, తుని, దువ్వాడ,పెందుర్తి ,విజయనగరం,పలాస,బరంపూర్, భువనేశ్వర్ మీదుగా వెళ్తుంది. ప్యాకేజీ 2 (ఐదు జ్యోతిర్లింగ యాత్ర,ఎస్‌సిజడ్‌జిబి 43) ఉజ్జయిని (మహాకాళేశ్వర్, ఓంకారేశ్వర్), త్రయంబకేశ్వర్ , భీమశంకర్, ఘృష్ణేశ్వర్). ఈ యాత్రలో మహాకాళేశ్వర్, ఓంకారేశ్వం, త్రయంబకేశ్వర్, భీంశంకర్, ఘృష్ణేశ్వర్, ఎల్లోరా, మోవ్, నాగ్‌పూర్ ప్రాంతాలు సందర్శించవచ్చు. ఈ యాత్ర జూలై 05 వ తేదీన ప్రారంభమై 13వ తేదీ వరకు ఉంటుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర రూ.14700, 3 ఏసీ ధర రూ.22900, 2 ఏసీ ధర 29900 ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్ కామారెడ్డి నిజామాబాద్ ధర్మాబాద్ నాందేడ్ ముధ్ఖడ్, పూర్ణ మీదుగా వెళ్తుంది. సౌకర్యాలు రైలు, బస్సు, హోటల్, అన్ని భోజనాలు (ఉదయం అల్పాహారం, భోజనం, రాత్రి భోజనం), వాటర్ బాటిల్ టూర్ ఎస్కాట్ సేవలతో సందర్శనా స్థలాలు, (అదనపు ఖర్చు లేదు), ప్రయాణ బీమా, ఇన్సూరెన్స్ అలాగే రైల్వే స్టేషన్ నుండి దేవాలయాలకు ప్రయాణం పూర్తిగ ఉచితం. ప్రతి రైలులో 718 మంది ప్రయాణికులు ఉంటారు.ప్రతి 70 మందికి ఇద్దరు కోఆర్డినేటర్లు అందుబాటులో ఉండి అన్ని సావకార్యాలు సమకురుస్తారు. కోచ్‌కి ఒక సెక్యూరిటీ గార్డ్ అలాగే రైలులో సీసీ కెమెరాలతో కూడిన భద్రత ఉంటుందని తెలియజేశారు. టికెట్ బుక్ చేసుకోవాలి అనుకునే వారు వివరాలకు 9701360701, 9281030712,9281495845,9281030749,9281030750 లకు సంప్రదించాలని మరిన్ని వివరాలకు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు ఐసిటిసిటూరిజం.కామ్ వెబ్‌సైట్‌ని సంప్రదించాలని తెలిపారు.

# దరఖాస్తులను జూన్2 లోగా పరిష్కరించాలి

**గోపాలపేట మండలం తహసీల్దార్‌లతో కలెక్టర్ సమీక్ష**



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

**వనపర్తి క్రైమ్, మే 27 ప్రభాతవార్త :** భూ భారతి పైలెట్ ప్రాజెక్టుగా గోపాలపేట మండలంలో వచ్చిన భూభారతి దరఖాస్తులు జూన్ 2 లోపు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశించారు. మంగళవారం గోపాలపేట మండలం తహసిల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ భూ భారతిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం పై సమీక్ష నిర్వహించారు. భూభారతిలో మొత్తము 573 దరఖాస్తులు రాగా అందులో 246 దరఖాస్తులకు నోటీసులు జారి చేసినట్లు తహసీల్దార్ పాండు తెలిపారు. ఇందులో 155 సక్సెషన్ దరఖాస్తులు ఉండగా –మిగతా4లో..

## జీలుగ విత్తనాల పంపిణీ

**మల్దకల్ మే 27, ప్రభాతవార్త :** ప్రభుత్వం రాయితీపై అందించే జీలుగ విత్తనాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని మరియు వరి వేసే రైతులు జిలుగ విత్తనాలని పంట పొలంలో వేసుకొని 45 రోజుల తరువాత కలియదున్నడం వలన పంట యొక్క దిగుబడి పెరుగుతుందని మరియు సారవంతమైన భూమిగా మారుతుందని జిల్లా వ్యవసాయ అధికారి సక్రియా నాయక్ గారు తెలిపారు. బుధవారం నుంచి మల్దకల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో 30 కేజీల జిలుగ విత్తనాలు రాయితీ పైన పంపిణీ చేస్తారు అని మండల పీఏసీఎస్ చైర్మన్ తిమ్మారెడ్డి తెలిపారు. మండలం లోని 133 బస్తాలు కేటాయించారని ఒక రైతుకు 30 కేజీ ల బస్తా ఇస్తామని, బస్తా ధర రూ. 2,137 గా నిర్ణయించారని చెప్పారు. విత్తనాలు కావాల్సిన రైతులు పాసుపుస్తకం, ఆధార్ కార్డ్ జిరాక్స్ తీసుకురావాలని మండల వ్యవసాయ అధికారి కె. రాజశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పీఏసీఎస్ వైస్ చైర్మన్ విష్ణు, వ్యవసాయ విస్తరణ అధికారులు, పీఏసీఎస్ అధికారులు మరియు రైతులు పాల్గొన్నారు.



జీలుగ విత్తనాలను పంపిణీ చేసిన సింగల్ విండో చైర్మన్

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**వీపనగండ్ల ,మే 26, ప్రభాతవార్త :** మండలంలోని విత్తన డీలర్లు నకిలీ విత్తనాలు అమ్మితే కఠినమైనటువంటి చర్యలు తీసుకోవడం జరుగుతుందని వీపనగండ్ల వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్ తెలిపారు మంగళవారం నాడు మండల కేంద్రంలోని విత్తన ఫర్టిలైజర్ పెస్టిసైడ్ డీలర్ షాపులను టాస్క్ ఫోర్స్ టీం హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు మరియు వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్ తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీడ్ అమ్మే ప్రతి డీలరు రికార్డులు లైసెన్సులు సరిగా ఉండే విధంగా చూసుకోవాలని అదేవిధంగా ప్రభుత్వము నిషేధించినటువంటి విత్తనాలు కల్తీవి ఏవైనా అమ్మితే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని అందుకోసం డీలర్లు తగు జాగ్రత్తలు పాటించి ఇన్వాయిస్ లో ఉన్న విత్తనాలు ఏవైతే ఉన్నావో ప్రభుత్వము నిర్దేశించిన ప్రకారంగా అమ్మవాల్సి ఉంటుందని వారు డీలర్లకు సూచించారు. రైతులు కూడా అప్రమత్తమై రసీదు లేనిది కొనుగోలు చేయవద్దని రైతులకు సూచించారు.


విత్తన సీడు బ్యాగును పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి

## ఆదిశిలా క్షేత్రంలో అమావాస్య పూజలు

**మల్దకల్, మే 26 ప్రభాతవార్త :** అపర తిరుపతిగా విలసిల్లుతు భక్తుల కోరికలు తీరుస్తున్న ఆది శిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అమావాస్య సందర్భంగా ఆలయ అర్చకులు, వాల్మీకి పూజారులు మంగళవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హారతులు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయానికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో నిండిపోయింది. దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అందుబాటులో ఉండి సేవలందించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ ఎంతో పురాతనమైన మల్దకల్ శ్రీ తిమ్మప్ప స్వామి క్షేత్రానికి వేలాదిమంది భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకుంటారని తెలిపారు. అమావాస్య సందర్భంగా వచ్చిన భక్తులకు కాకతీయ టెక్నో స్కూల్ యాజమాన్యం ద్వారా భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు అలాగే రాత్రి శివ శివాని టెక్నో స్కూల్ శాంతినగర్ వారిచే అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు రాత్రి 7 గంటలకు స్వామివారి రథోత్సవం సేవ మరియు పల్లకి సేవ ఉంటుందని తెలిపారు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో మన్యంకొండ కురుమూర్తి దేవస్థానాల కన్నా ఎంతో చరిత్ర గల మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఎంతో ప్రసిద్ధి చెందిందని తెలిపారు. ద్వైత అద్వైత విశిష్టతవైత సిద్ధాంతాలకు నిలవైన ఈ క్షేత్రంలో భక్తులు కోరిన కోర్కెలు తీరుస్తూ ఉన్నాడు.


కార్యక్రమం ప్రారంభించిన చైర్మన్

## భారత తొలి ప్రధానికి ఘనంగా నివాళులు

**ఉప్పునుంతల, మే 27 ప్రభాతవార్త :** భారత దేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డి పిలుపుమేరకు నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు అచ్చంపేట పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో ఉన్న జవహర్ లాల్ నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భారత రత్న భారత దేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, అచ్చంపేట పాల శీతలికరణ చైర్మన్ దొడ్ల నర్సయ్యయాదవ్, అచ్చంపేట మాజీ ఎంపిపి రామ్ నాదం, 1 వార్డు కౌన్సిలర్ గౌరీ శంకర్, కో ఆప్షన్ సభ్యులు ఖాదర్, ఐఎన్‌టియుసి తాలుక అధ్యక్షుడు మహబూబ్అలీ, అచ్చంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం.డి గౌస్ పాష, సేవాదళ్ తాలుక అధ్యక్షుడు జగదీశ్వర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాసాచారి, లాల్‌యాదవ్, సీతారాం నాయక్, రామావత్ వినోద్, శేఖర్, శంకర్, పాష, బాబు తదితరులు పాల్గొన్నారు.


భారత దేశ తొలి ప్రధానికి
నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

## నిత్యం ఉప్పునుంతలలో కరెంటు కోత

**ఉప్పునుంతల, మే 27 ప్రభాతవార్త :** ఉప్పునుంతల విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో నిత్యం కరెంట్ కోత విధిస్తున్నారు. మండల కేంద్రంలో 24 గంటల విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా అందించాల్సింది ఉండగా దానికి విరుద్ధంగా నిత్యం కరెంటు కోత కొనసాగుతోంది. అందుబాటులో ఉన్న విద్యుత్తు సిబ్బంది ప్రశ్నించగా ఇన్ కమింగ్ పోయింది అనే సమాధానం తప్ప వేరే విషయం లేదు. విద్యుత్ ఏఇ అందుబాటులో ఉండక పోవడంతో విద్యుత్ అంతరాయం తీవ్రత రోజు రోజుకు పెరిగిపోతుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం విద్యుత్ అందిస్తున్నామని చెప్తున్నప్పటికీ స్థానిక విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో నిత్యం రెండు నుంచి ఐదు గంటల పాటు కరెంటు కోత విధిస్తున్నారు. ముఖ్యంగా విద్యుత్ ఎఇ అందుబాటులో ఉండి పర్యవేక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కానీ అందుబాటులో ఉండకుండా కల్వకుర్తి, హైదరాబాదులో ఉండడంతో కింది స్థాయి సిబ్బంది వారి ఇష్టానుసారంగా విద్యుత్ సరఫరా అందిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నప్పటి నుంచి విద్యుత్ సిబ్బంది పనితీరుకు ఉప్పునుంతల నిత్యం కరెంట్ కోత విదించడమే నిదర్శనం అని చెప్పవచ్చు. ఇప్పటికైనా జిల్లా, డివిజన్ విద్యుత్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, నిత్యం కరెంటు కోత విధించ కుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ఆర్యవైశ్యుల సేవలు అభినందనీయం

### ఆర్టీసీ డిపో మేనేజర్ సుభాషిణి

**కల్వకుర్తి, మే 27 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో మంగళవారం ఆర్యవైశ్య మహాసభ సంఘం ఆధ్వర్యంలో అమవాస్య భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్టీసీ డిపో మేనేజర్ సుభాషిణి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ సుభాషిణి మాట్లాడుతూ ఆర్యవైశ్యులు దాన, సేవా కార్యక్రమంలో ముందుంటారని, పేదలకు అమవాస్య రోజున భోజనాలు ఏర్పాటు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ పట్టణ అధ్యక్షులు వాస శేఖర్, ప్రధాన కార్యదర్శి సంబు ముత్యాలు, కోశాధికారి జూలూరి వీరష్, ఉపాధ్యక్షుడు దొంతు శ్రీనివాసులు, ఆర్గనైజింగ్ కార్యదర్శిలు కొండూరు కృష్ణయ్య, గార్లపాటి శ్రీనివాసులు, యువజన విభాగం అధ్యక్షుడు సంబు తరుణ్, కోశాధికారి గుండల రేవంత్, ఆర్గనైజింగ్ కార్యదర్శి నితిన్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు, డిగాడిగేటర్ అసోసియేషన్ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.


అమవాస్య భోజనాలను ప్రారంభిస్తున్న దృశ్యం

# ప్రజలకు సత్వరం న్యాయం జరిగేలా చూడాలి : జిల్లా ఎస్పీ

**ఆత్మకూర్ మే 27, ప్రభాతవార్త :** సమాజంలో పేద ప్రజలకు సత్వర న్యాయం అందించే విధంగా జిల్లాలోని పోలీసు యంత్రాంగం నిరంతరం కృషి చేయాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం రోజు ఆత్మకూరు మండలంలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు జెన్కో అతిథి గృహ సమావేశ భవనంలో జరిగిన జిల్లా స్థాయి పోలీసు అధికారుల నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ఎస్పీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజలకు సత్వర న్యాయమందించేందుకు పోలీసులు కుత నిత్యంతో పని చేయాలని అందుకు అనుగుణంగా గ్రామాల పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలకు చేరువ ఏ విధంగా నడుచుకోవాలని ఆయన సూచించారు ముఖ్యంగా వర్టికల్ మరియు డయల్ 100 మరియు కోర్టు డ్యూటీ ఆఫీసర్ తదితర విషయాలపై ఆయా పోలీస్ స్టేషన్లో ఎస్సైలు ప్రత్యేక చర్యలు తీసుకొని సత్వరమే న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు అంతేకాకుండా గ్రామాలలో మద్యం ఏరులై పారుతోందని విషయాన్ని ప్రజల నుంచి నిరసనలు వెలువడక ముందే ఎప్పటికప్పుడు పోలీసులు గ్రామాలలో పర్యటించి డ్రంక్ అండ్ డ్రైవ్ చర్యలను ఉధృతం చేయాలని ఆయన సూచించారు అంతేకాకుండా రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని పోలీస్ స్టేషన్లోని రిసెప్షన్ ఆఫీసర్లు కేసుల నమోదు విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు నెలవారీ సమీక్ష సమావేశం ప్రతి పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసుకొని కేసుల పురోగతిని తదితర వాటిపై దృష్టి సారించి ఫ్రెండ్లీ పోలీసు విధానాన్ని పెంచి పోషించేందుకు ప్రతి పోలీసు ప్రయత్నించాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా డిసిఆర్బి డిఎస్పి మహేశ్వరరావు వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు ఆత్మకూర్, కొత్తకోట వనపర్తి సిఐలు ఉమామహేశ్వరరావు రాంబాబు లతో పాటుగా అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.



జరిగిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ గిరిధర్, సమావేశానికి హాజరైన జిల్లాలోని పోలీసు అధికారులు

## లైసెన్స్ సర్వేర్లకు కిట్లు అందజేసిన అదనపు కలెక్టర్

**గద్వాల,మే 27,ప్రభాతవార్త:** లైసెన్స్ సర్వేయర్లకు కిట్లు అందజేసిన జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ. మంగళవారం ఐడీఓసీ తమ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శిక్షణ పొందుతున్న లైసెన్స్ సర్వేయర్లకు అదనపు కలెక్టర్ శిక్షణ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం భూమి హక్కుల రికార్డులను పారదర్శకంగా నిర్వహించేందుకు లైసెన్స్ సర్వేయర్లను ప్రారంభించిందని పేర్కొన్నారు. శిక్షణ పొందుతున్న అభ్యర్థులు ప్రాక్టికల్ పనితీరులో నైపుణ్యం కలిగి ఉండేందుకు, ఈ కిట్లు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. శిక్షణ కార్యక్రమంలో థియరీతో పాటు ఫీల్డ్ ట్రైనింగ్ కూడా ఉన్నందున, అభ్యర్థులు కష్టపడి నేర్చుకోవాలని సూచించారు. భూభారతి చట్టం ప్రకారం రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ వంటి ప్రక్రియల్లో సర్వే మ్యాప్‌లు తప్పనిసరిగా ఉండడంతో, గ్రామీణ ప్రాంతాల్లో లైసెన్స్‌డ్ సర్వేయర్ల ప్రాధాన్యత గణనీయంగా పెరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ విజయవంతంగా పూర్తిచేసిన అభ్యర్థులకు పరీక్ష, అనంతరం లైసెన్స్‌డ్ సర్వేయర్ సర్టిఫికెట్ జారీ చేయబడుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖ ఏ.డి.రామ్ చందర్, శిక్షణ పొందుతున్న అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు.


కిట్లు పంపిణీ చేసిన అదనపు కలెక్టర్ లక్ష్మినారాయణ

## మరికల్, గద్వాలకు బస్సుల సంఖ్యను పెంచాలని డిమాండ్

**అమరచింత మే 27, ప్రభాతవార్త :** అమరచింత నుంచి మరికల్ కు అలాగే గద్వాల నుండి ఆత్మకూర్‌కు నడుస్తున్న బస్సుల సంఖ్యను పెంచాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అజయ్ కోరారు. ప్రస్తుతం అమరచింత నుండి మరికల్‌కు కేవలం ఒకే ఒక్క బస్సు వనపర్తి డిపో నుంచి నడుస్తున్నదని. వేసవి సెలవులకు ముం దు 2.బస్సులుతిరిగేవన్నారు. ప్రస్తుతం ఒకే బస్సురాను పోను ఉండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిదంగా అమరచింత నుంచి గద్వాల్ కు రెండుబస్సులు మాత్రమే ఉన్నాయని మహాలక్ష్మి పథకం వచ్చాక 80 మంది మహిళా ప్రయాణికులు ప్రయాణిస్తున్నారని దీంతో బస్సులసంఖ్యను 2నుంచి4కు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రతి మంగళ వారం జమ్ములమ్మ జాతర ఉన్నందున బస్సు ఫుట్‌పాత్ లపై నిలబడి ఒక్కో బస్సులో 80నుంచి 100మంది ప్రయాణిస్తున్నారని దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందో నని భయానక పరిస్థితి లో ప్రయాణంచాల్సి వస్తున్నాదని, గద్వాల్ డిపో అధికారులు వెంటనే బస్సులసంఖ్యను పెంచి ప్రజల ప్రాణ లను కాపాడాలని కోరారు. అదేవిధంగా వనపర్తి నుంచి నేరుగా అమరచింత కు బస్సు లు నడపాలని విజ్ఞప్తి చేశారు. అమరచింత మండలం. మున్సిపాలిటీ అయినప్పటికీ పల్లెలకు బస్సులు అరకొరగా ఉండడం వాళ్ళ ప్రజలు ప్రయాణీకులకు నిత్యం ఇబ్బందులు పడుతున్నారని కావున వనపర్తి. గద్వాల్ నారాయణ పేట డిపో అధికారులు స్పందించి బస్సుల సౌకర్యం పెంచాలని కోరారు.


వ్యవసాయ కార్మిక సంఘం
జిల్లా ఉపాధ్యక్షులు అజయ్

## వరి, పోగాకు రైతులకు న్యాయం చేయాలని కలెక్టర్‌కు వినతి

**గద్వాల, మే 27,ప్రభాతవార్త:** నాయకులు. జిల్లాలో వరి, పొగాకు రైతుల సమస్యలను పరిష్కరించి వారిని ఆదుకోవాలని జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి డికె.స్నిగ్ధా రెడ్డిలు జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్య దర్శులు రామాంజనేయులు, డీకే స్నిగ్ధ రెడ్డిలు మాట్లాడుతూ.. వరి ధాన్యం విషయానికి వస్తే ఐకెపి సెంటర్ వాళ్ళు తూకం పట్టిన సమయంలో తేమ శాతం వారి నియమ నిబంధన ప్రకారం ఉంటుంది, తూకం అయిన తర్వాత రైస్ మిల్లల దగ్గర కాలయాపన అయినందుకు వారికి చేరి వరి పంటను దింపే సమయానికి ఇప్పుడున్నటు వంటి వాతావరణ పరిస్థితుల దృష్ట్యా తేమ శాతం పెరుగుతున్నట్లు కనిపిస్తుంది. రైతులకు దీని వలన రైతులు పంపిన ధాన్యాన్ని మిల్లర్లు దింపుకోవడం లేదని, దీని వలన రైతులకు తీవ్రమైన ఇబ్బంది కలుగుతుందన్నారు. ఐకెపి సెంటర్‌లో తూకం వేసిన సంధర్భంలో తేమ శాతం పరిగనలోకి తీసుకోని తూకం అయిన 7 రోజుల లోపల రైతులకు బిల్లుల చెల్లించి రైతులకు ఆదుకోవా లని బీజేపీ నాయకులు జిల్లా ప్రజల తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదే విదంగా జిల్లాలో పొగాకు రైతుల విషయనికి వస్తే పొగాకు కంపెని వాళ్ళు రైతులకు తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నారన్నారు. ధర విషయంలో తూకం విషయంలో చెల్లింపుల విషయంలో రైతులకు తీవ్రమైన ఇబ్బందులకు గురి చేస్తున్నారని మీ దృష్టికి తీసుకొని వస్తున్నాం అన్నారు. అగ్రిమెంట్ సందర్భంలో ఇచ్చినటువంటి ధరను ఎలాంటి షరతుల్లేకుండా కంపెని వారు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఎక్బోటే, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు, అక్కల రమాదేవి, గద్వాల పోటీ చేసిన అభ్యర్థి బలిగేరా శివారెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దేవా దాస్, బిజెపి నాయకులు రెడ్డి, శ్యాం రావ్, మండల అధ్యక్షుడు శ్రీనివాసులు రామకృష్ణ, రాజు యాదవ్, సురేష్, వెంకటేష్, బద్రి తదితరులు ఉన్నారు.


జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇస్తున్న బీజేపీ అధ్యక్ష, కార్యదర్శులు

## 4 రైతు వేదికలకు దృశ సాధనాలు మంజూరు

**ఇటిక్యాల, మే 27 ప్రభాతవార్త :** మండల పరిధిలోని చాగాపురం, ఇటిక్యాల, వేముల, ధర్మవరం గ్రామాలలో గల రైతు వేదికలకు దృశ్య సాధనాలను ప్రభుత్వం మంజూరు చేసిందని మండల వ్యవసాయ అధికారి రవికుమార్ తెలిపారు. రైతులు ఖరీఫ్ రవి పంటల సాగులో మెలకువలు పంటల సాగు పద్ధతి దిగుబడి పెంపు వంటివి తెలుసుకునేందుకు ఇప్పటికే ప్రతి మంగళవారం వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు ఆన్లైన్ ద్వారా అవగాహనను దృశ్య సాధనాలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కొత్తగా మంజూరైన 4 రైతువేదికలలో ఇటిక్యాలలో మునగాల, నక్కలపల్లి, శివనంపల్లి, కొత్త దేవరపల్లి, ఇటిక్యాల గ్రామాల రైతులు పాల్గొనవచ్చని అలాగే చాగాపురం రైతు వేదికలో షాబాద్, ఉదండాపురం, సాతర్ల, వావిలాల గ్రామాల నుండి రైతులు వ్యవసాయ శాస్త్రవేత్తలు అందించే సలహాల తీసుకునేందుకు పాల్గొనవచ్చని ఏవో వివరించారు. మంజూరైన 4 రైతువేదికలకు ఎల్ఈడి టీవీ. స్పీకర్లు డెస్క్ టాప్ కంప్యూటర్‌లు వంటి పరికరాలు ఏర్పాటు చేస్తారని వాటి ద్వారా ప్రతి మంగళవారం రైతులు వ్యవసాయ శాస్త్రవేత్తలతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొని పంటల సాగుపై సలహాలు తీసుకొని దిగుబడులు పెంచుకునేందుకు అవకాశం ఉందని ఇప్పటివరకు మండలంలో పుటాన్‌దొడ్డి రైతు వేదికలో మాత్రమే దృశ్య సాధన సౌకర్యం ఉండేదని ఇకనుండి ఉమ్మడి మండలంలో 4 చోట్ల రైతు వేదికలో దృశ్య సాధనల ద్వారా రైతులకు ముఖాముఖి కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి రవికుమార్ తెలిపారు.


వ్యవసాయ అధికారి రవికుమార్

## రైతులు పంట మార్పిడిని పద్ధతిని అవలంబించాలి

### వ్యవసాయ పాలిటెక్నికల్ శాస్త్రవేత్తలు డా. పరిమళ కుమార్, డా. జెడి సరిత

**నారాయణపేట టౌన్, మే 27 ప్రభాతవార్త :** రైతులు పంట మార్పిడి పద్ధతిని అవలంబించడం వల్ల నేల సారం పెరగడంతో పాటు అధిక లాభాలు పొందవచ్చని వ్యవసాయ పాలిటెక్నికల్ శాస్త్రవేత్తలు డా. ఎం.పరిమళకుమార్, డా.జెడి సరిత అన్నారు. మంగళవారం నారాయణపేట మండలం పేరపళ్ళ గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ రైతులు విత్తన ఎంపికలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మేలైన విత్తన రకాల గురించి వివరించారు. పంట మార్పిడి పద్ధతిని అవలంబించడం ద్వారా నేలసారం పెరగడంతో పాటు అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. రసాయనాల వినియోగాన్ని తగ్గించుకోవాలని సూచించారు. ప్రత్యామ్నాయ మార్గాలైన పచ్చిరొట్ట ఎరువులు, జీవన ఎరువులు, జీవ కీటక శిలీంద్ర నాశినిలను వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఇ బాలదినకర్, ఏఈఓలు ప్రకాశ్, అనిల్ కుమార్, అంజమ్మతో బాటు రైతులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు


బ్రోచర్ విడుదల చేస్తున్న దృశ్యం

## చేనేత మహిళా కార్మికులకు సన్మానం


సన్మానం చేసిన బీజేపీ రాష్ట్ర నాయకులు భవాని, డీకే స్నిగ్ధ రెడ్డి.

**గద్వాల, మే 27, ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో చేనేత మహిళా కార్మికులకు డాక్టర్స్ అసోసియేషన్ బిజెపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు డాక్టర్ విజయ్ భవాని శాలువాలతో ఘనంగా సన్మానించారు. పుణ్యమూర్తి మహారాణి అహిల్యాబాయ్ హోల్కర్ 300 జయంతి సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు స్నిగ్ధ రెడ్డి, రామాంజనేయులు ఎగ్బోటి రవి, రమా సాయిబాబా, రామచంద్రారెడ్డి, బల్గేరా శివారెడ్డి ,దేవదాస్ , తదితర బిజెపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన ఎంఈఓ


పాఠ్యపుస్తకాలు అందజేస్తున్న ఎంఈఓ

**ఖిల్లా ఘనపురం, మే 27, ప్రభాతవార్త:** మండల పరిధిలోని అన్ని పాఠశాలలకు మంగళవారం ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందని ఎంఈఓ జయశంకర్ తెలిపారు. మొత్తం పాఠశాలలకు 21 వేల పుస్తకాలకు గాను 18,500 పాఠ్యపుస్తకాలు మాత్రమే రావడం జరిగిందని వాటిని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేయడం జరిగిందన్నారు. మిగతా పుస్తకాలు జూన్ 12 లోపు వస్తాయని చెప్పారు.

## ఈ శ్రమ్ సెంటర్‌లో పేర్లు నమోదు చేసుకోండి

**గద్వాల, మే 27,ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లాలో ఉన్న కొరియర్, హోమ్ సర్వీసెస్, ఫుడ్ డెలివరీ, ఏ.సి టెక్నీషియన్స్, డిజైనర్స్, వీడియో ఎడిటర్ వంటి విధులు నిర్వహించేవారు, ఇ ఎస్ ఐపి.ఎఫ్ సౌకర్యము లేనివారు ఈ శ్రమ్ పోర్టల్ కామన్ సర్వీస్ సెంటర్ నందు ఉచితముగా నమోదు చేసుకోవాలని కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్ మహేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అమెజాన్ ,ఫ్లిప్ కార్ట్, జొమాటో, స్విగ్గి వంటి సంస్థలలో పనిచేసే వారిని కార్మికులుగా గుర్తిస్తూ ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను వర్తింపజేస్తుందన్నారు. సందేహాలకు హెల్ప్ లైన్ నెంబర్ 14434 కు సంప్రదించాలని ఆయన సూచించారు.

## అమావాస్య సందర్భంగా అన్నదానం


అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

**ఖిల్లా గణపురం, మే 27, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని వీరన్న గట్టుపై వెలసిన వీరభద్ర స్వామి దేవాలయం ఆవరణలో ప్రతి అమావాస్య సందర్భంగా దాతల సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. మంగళవారం అమావాస్య సందర్భంగా ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించడం జరిగింది . అనంతరం స్వామివారిని దర్శించుకున్న భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దర్శించుకోవడానికి ఉమ్మడి జిల్లా నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలించారు. ఈ కార్యక్రమంలో కమ్మరి గోపి , గ్రామ పెద్దలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బాధితురాలిని పరామర్శించిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు



**మానవపాడు, మే 27 ప్రభాతవార్త :** బిఆర్ఎస్ నేత కిషోర్ తల్లి మరియమ్మ కాలు ఆపరేషన్ చేయించుకొని కర్నూల్‌లో హాస్పిటల్ లో చికిత్స పొందుతుంది. ఈ మేరకు మంగళవారం అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ఆస్పత్రికి వెళ్లి బాధితురాలిని పరామర్శించారు. అనంతరం ఆమె ఆరోగ్యం గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ఎమ్మెల్యే వెంట కిషోర్, బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## పదోన్నతితో ఉత్సాహంతో పాటు మరింత బాధ్యత పెంచుతుంది

● నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



పదోన్నతి పొందిన కానిస్టేబుల్‌కు పట్టీలు పెడుతున్న దృశ్యం

**నారాయణపేట, మే 27 ప్రభాతవార్త :** పదోన్నతి విధుల పట్ల ఉత్సాహాన్ని పెంచడంతో పాటు విధి నిర్వహణలో మరింత బాధ్యతను పెంచుతుందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో విధులు నిర్వర్తిస్తున్న ఏఆర్ కానిస్టేబుల్ ఆనంద్ కుమార్‌కు హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొంది,జిల్లా పోలీస్ కార్యాలయలో ఎస్పీ యోగేష్ గౌతమ్‌ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఎస్పీ నూతనంగా పదోన్నతి పొందిన ఆర్మ్‌డ్ రిజర్వ్ హెడ్ కానిస్టేబుల్‌కి పట్టీలు తొడిగి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో పదోన్నతి ఉత్సాహంతో పాటు విధుల పట్ల మరింత బాధ్యతను పెంచుతోందని భవిష్యత్ లోనూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్‌ఐనరసింహ,హెడ్‌కానిస్టేబుల్ ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.

## పంట మార్పిడిని పాటించాలి

**నారాయణపేట మే 27 ప్రభాతవార్త :** రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు,రాష్ట్ర ప్రభుత్వం మరియు ప్రొ॥ జయశంకర్ తెలంగాణ విశ్వ విద్యాలయం సమిష్టిగా చేపట్టిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యాక్రమం మంగళవారం పేరపళ్ళలో నిర్వహించడం జరిగింది. వ్యవసాయ పాలిటెక్నిక్ శాస్త్ర వేత్రలు డా.పరిమళ కుమార్, డా. జె.డి. సరిత ఈ కార్యక్రమంలో పాల్గొని రైతులకు ఇవ్వడం జరిగింది. సలహాలు, సూచనలు డా పరిమళ్ కుమార్ మాటాడుతూ రైతులు విత్తన ఎంపికలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మేలైన విత్తన రకాల గురించి వివరించారు. పంట మార్పిడి ఏద్ధతిని అవలంబించడం ద్వారా నేల సారం పెరగడంతో పాటు ఆధిక లాభాలు పొందవచ్చని తెలిపారుడా జె.డి.సరిత మాట్లాడుతూరసాయనాల వినియోగాన్ని తగ్గించుకోవాలని సూచించారు. ప్రత్యామ్నాయ. మార్గాలైన పచ్చిరొట్ట ఎరువులు, జీవన ఎరువులు, జీవ. కీటక మరియు శిలీంద్ర నాశినిలను వాడాలని సూచించారు. భద్రపరుచుకోవాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఏఒ. బాలదినకర్, ఏఈఓలు ప్రకాశ్, అనిల్ కుమార్,అంజమ్మ 60 మందికి పైగా రైతులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

**దేవరకద్ర, మే 27 ప్రభాతవార్త:** దేవరకద్ర నియోజకవర్గం కౌకుంట్ల మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1992, 1993 విద్యా సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థులు మంగళవారం నాడు కేకే ఫామ్ హౌస్ అప్పనపల్లి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. 32 సంవత్సరాల తర్వాత కలుసుకొని స్టేజిపై అలాంటి మధురమైన జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు అందరూ ఆహ్లాదకరంగా గడిపారు. మొదటగా ఉపాధ్యాయులకు పూలతో ఘనస్వాగతం పలికారు. ఆనాడు ఉపాధ్యాయులు విద్యార్థుల నేర్పిన ఉపాధ్యాయులు రిటైర్మెంట్ జగదీశ్వర్ రెడ్డి. అలాగే రామ్ రెడ్డి, సురేష్‌బాబు, నరసింహారెడ్డి గురువులకు ఘనంగా శాలువాలు కప్పి సత్కరించారు. గురువులు నేర్పిన క్రమశిక్షణ చదువు ఈరోజు వివిధ స్థాయిలో ఉన్నామని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పి.గణేష్, మహేందర్, ప్రవీణ్ కుమార్, గోపనపల్లి చంద్రశేఖర్ రెడ్డి, ఆనంద్ గౌడ్, శ్రీకర్, వెంకటేష్, విద్యావతి, ఉమాదేవి, నిర్మల, సురేందర్ గౌడ్, నాగేష్, అనిత, సువర్ణ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## గర్భిణీలకు ఇందిరాకు కిట్లు పంపిణీ



గర్భిణీ మహిళా ఇందిరాకు కిట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

**వెల్దండ, మే 27 ప్రభాతవార్త:** వెల్దండ మండలం పోతేపల్లి గ్రామంలో మంగళవారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లను బిఆర్ఎస్ యువ నాయకులు తగుళ్ళ కొండల్ యాదవ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొండల్‌యాదవ్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు. గర్భిణీ స్త్రీల ఆరోగ్యమే ముఖ్యమని, తల్లి ఆరోగ్యంగా ఉంటేనే బిడ్డ క్షేమంగా ఉంటుందన్నారు. ఉప్పల వెంకటేష్ సేవలు మరువలేమన్నారు. ఉమ్మడి పోతేపల్లి గ్రామపంచాయతీలో మెడికల్ కిట్లను గర్భిణీ స్త్రీలకు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాయియాదవ్, కొమ్ము చిన్నవెంకటయ్య, తాండ్ర శ్రీను, పిరపాక లింగమయ్య, ఎర్రోళ్ల సైదులు, ఒగ్గు మార్కండేయ, ఉడుత బాలస్వామి, ఎగిరిశెట్టి శివ, కొమ్ము వెంకటయ్య, గర్భిణీ స్త్రీలు ఇందిరా పాల్గొన్నారు.

## పండిత్ జవహర్ లాల్ నెహ్రూకు ఘన నివాళి



నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**కల్వకుర్తి, మే 27 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం భారతదేశం మొట్ట మొదటి ప్రధాని, భారతరత్న పండిట్ జహవర్ లాల్ నెహ్రూ వర్ధంతి వేడులకను నిర్వహించారు. వర్ధంతి వేడుకలకు కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుకాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి, ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లెల్ల రాములు హాజరై నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన దేశానికి అందించిన సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, మిర్యాల శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, నాయకులు పాండురంగారెడ్డి, దామోదర్ గౌడ్, చిత్తారి శ్రీను, ఆంజనేయులు, జమ్ముల శ్రీకాంత్, శేఖర్, సైదులు యాదవ్,రామకృష్ణ, శ్రీధర్, జంగయ్య గౌడ్, పడకంటి వెంకటేష్ పాల్గొన్నారు.

## లారీ ఢీకొని వ్యక్తి మృతి

**మక్తల్, మే 27 ప్రభాతవార్త:** మక్తల్ మండలంలోని జక్లేర్ వద్ద 167వ జాతీయ రహదారిపై రోడ్డు దాటుతున్న వ్యక్తిని లారీ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందిన ఘటన మంగళవారం జరిగింది. నర్వ మండలంలోని రాజుపల్లికి చెందిన కొండారెడ్డి(60) పొలంలో వేసే విత్తనాలు కొనేందుకు మంగళవారం జక్లేర్‌కు వచ్చాడు. ఈ క్రమంలో రోడ్డు దాటుతుండగా లారీ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు మక్తల్ ఎస్సై వై. భాగ్యలక్ష్మిరెడ్డి తెలిపారు.

రాజ్యాంగ చట్టాలను సమాజానికి అందజేయడంలో..

# ఉపాధ్యాయుల పాత్ర కీలకం

**వనపర్తి జిల్లా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, జి.కలర్చన**




మాట్లాడుతున్న వనపర్తి జిల్లా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, జి.కలర్చన

**వనపర్తి క్రైమ్, మే27 ప్రభాతవార్త:** రాబోయే ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం మే 31ను పురస్కరించుకొని వనపర్తి జిల్లా ఉర్దూ మీడియం పాఠశాల నందు వేసవి కాల బోధన అభ్యసన వృత్యంతర నైపుణ్య శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయుల కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి జి.కలర్చన ముఖ్య అతిథిగా హాజరయ్యి మాట్లాడారు. ఉపాధ్యాయులు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆవిర్భావం,ఈ సంస్థ నందు పొందే ప్రయోజనాలు తెలియపరుస్తూ బాల్య వివాహాలను అరికట్టాలని బాల్య వివాహాల నిరోధక చట్టం గూర్చి, లైంగిక వేధింపుల పోక్సో చట్టం 2012, మోటార్ వాహనాల చట్టం, మానవ అక్రమ రవాణా చట్టం, మహిళలు పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులకు గాను పోక్సో యాక్ట్ 2013, డ్రగ్స్,మత్తు పదార్థాలు, వీటన్నిటి పట్ల అవగాహన కల్గి సమాజంలో విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దే పాత్రలో ఉపా ధ్యాయులు కీలకం అని తెలిపారు. మే31 తేదీన జరుపబోయే పొగాకు వ్యతిరేక దినోత్సవం అవగాహన ప్రతిజ్ఞను విధిగా పాటించడం జరిగింది. అదే విధంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కల్పిస్తున్న ఎటువంటి ఫీజు చెల్లించకుండా ఉచిత న్యాయ సహాయం పొందాలని టోల్ ఫ్రీ నెంబర్ 15100ను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ జి.ఉత్తరయ్య, అసిస్టెంట్ శ్రీదేవి నిర్వాహకులు, ఉపాధ్యాయులు జి.సుదర్శన్ రావు, పారా లీగల్ వాలంటరీ ప్రతాప్ రెడ్డి, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మీ పిల్లలను చేర్పించండి

● ప్రధానోపాధ్యాయులు పలుస శంకర్‌గౌడ్



విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తుల సమావేశంలో మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయులు పలుస శంకర్ గౌడ్

**పెబ్బేరు, మే27 ప్రభాతవార్త:** పెబ్బేరు మండలం యాపర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు గ్రామస్తులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల ఉపాధ్యాయుడు శంకర్‌గౌడ్ మాట్లాడుతూ మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి మీ పిల్లల ఉజ్వాల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే బాధ్యత మాది అని ఈ పోటీ ప్రపంచంలో చదువు అంటే కేవలం బట్టి పట్టించి సమాధానములను రాబట్టడం కాదు ఆటలు, పాటలు, మాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు మానసిక పరిపక్వత తదితర అన్ని రంగాలలో తర్ఫీదునివ్వడం ద్వారా మీ పిల్లల ఆత్మన్యూనత భావానికి లోను కాకుండా పరిపూర్ణ శక్తిగా తీర్చిదిద్దబడాలి. జిల్లా పరిషత్ హైస్కూల్లో 6 నుండి 10వ తరగతి ప్రాథమిక పాఠశాలలో 1 నుంచి 5వ తరగతి మీ పిల్లలను చేర్పించాలని పాఠశాలకు క్రమం తప్పకుండా వస్తే మీపిల్లలను తీర్చిదిద్దే బాధ్యతమాది అని, విద్యార్థులకు చక్కటి భోజనంతోపాటు, విద్యను కూడా అందిస్తామని విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రధానోపాధ్యాయులు పలస శంకర్‌గౌడ్ పూర్తి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ బుచ్చమ్మ ,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉషన్,ఉపాధ్యాయులు ఈశ్వర్ రెడ్డి, మైనుద్దీన్, ఆంజనే యులు, భాగ్యలక్ష్మి, రైతుసంఘం అధ్యక్షుడు గోకారయ్య, స్వరాజ్యం బాబు రెడ్డి, దామోదర్ విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులుపాల్గొన్నారు.

# అధికార యంత్రాంగం విఫలం

● బిజెపి రాష్ట్ర నాయకులు మెంటేపల్లి పురుషోత్తంరెడ్డి



ధాన్యాన్ని పరిశీలిస్తున్న మెంటేపల్లి పురుషోత్తంరెడ్డి

**వనపర్తి రూరల్, మే27 ప్రభాతవార్త:** రైతులు వడ్లు కేంద్రానికి తెచ్చి నెల రోజులు గడుస్తున్నా మిల్లులకు చేరవేయడంలో అధికార యంత్రాంగం విఫలమైందని బిజెపి రాష్ట్ర నాయకులు మెంటేపల్లి పురుషోత్తంరెడ్డి అన్నారు. మంగళవారం వనపర్తి మండలం చందాపూర్ గ్రామంలో వడ్ల సేకరణ కేంద్రాన్ని సందర్శించిన ఆయన దాదాపు నెల రోజుల నుండి రైతులు వడ్ల సేకరణ కేంద్రాలలో వడ్లు పోసి నిరీక్షిస్తున్నప్పటికీ అధికారుల సమన్వయ లోపం వల్ల, తూకాలు వేయడంలో, తూకం వేసిన సంచులను లారీలకు ఎత్తకపోవడంలో, ఎత్తిన వడ్లను మిల్లర్లు దింపుకోకపోవడం వల్ల జరిగిన జాప్యం, అకాల వర్షాల కారణంగా వడ్లు మొలకలు వచ్చే పరిస్థితిలో రైతులు ఆందోళనకు గురవుతున్నారు తెలిపారు. మిల్లులకు పంపిన వడ్లలో రెండు నుంచి పది కిలోల మధ్యన తరుగు కింద తగ్గించి మిల్లర్లు రైతులకు అన్యాయం చేస్తున్న అధికారులు, పాలకులు చోద్యం చూస్తున్న విషయం చాలా హాస్యాస్పదంగా ఉందన్నారు. మొలకలు వచ్చిన వడ్లను, తడిసిన వడ్లను కూడా రాష్ట్ర ప్రభుత్వం వాటిని త్వరగా సేకరించి తరుగు తీయకుండా రైతుకు డబ్బులు చెల్లించవలసిందిగా రైతుల పక్షాన డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు సందా వెంకటేశ్వర్లు,జిల్లా కౌన్సిల్ మెంబర్‌బాలరాజు, మండల ప్రధాన కార్యదర్శి నరసింహ, సీనియర్ నాయకులు పెంటయ్య, వెంకటేష్,సంపత్ కుమార్,తిమ్మయ్య, ఎల్లస్వామి, వినోద్, రాఘవేందర్, రైతులు పరుశురాం, పి.కృష్ణయ్య, పి.రామస్వామి, అంజలి రెడ్డి, నాగిరెడ్డి, రాఘవరెడ్డి, వినోద్, మన్యం, వెంకటేష్ గ్రామస్తులు, రైతులు పాల్గొనడం జరిగింది.

# నేడు వనపర్తిలో జనభేరి బహిరంగ సభ

● జనభేరి మోగించి సమస్యలను పరిష్కరించుకుందాం ● జిల్లా ప్రజలకు రాచాల పిలుపు



జనభేరి సభాస్థలిని పరిశీలిస్తున్న రాచాల బృందం

**వనపర్తి క్రైమ్, మే 27 ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కారం హక్కుల సాధనకై బుధవారం నిర్వహిస్తున్న జనభేరి బహిరంగ సభకు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్ జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో జనభేరి బహిరంగ సభకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం మీడియాతో మాటాడారు. ప్రజాక్షేత్రంలో తిరిగినప్పుడు వనపర్తి జిల్లా పరిధిలో మా దృష్టికి వచ్చిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి ప్రజల సమక్షంలో తెలపాలనే ఉద్దేశంతో జనభేరి సభను నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన, గుర్తించిన సమస్యలను ప్రజల ముందు ఉంచుతామని, జనభేరి మోగించి.. ప్రభుత్వంతో సమస్యలను పరిష్కారం చేయించుకుందామని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సభకు ముఖ్య అతిథిగా బీసీ మేధావుల ఫోరం అధ్యక్షులు,రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు, పలు ప్రజా సంఘాల నాయకులు హాజరవుతున్నారన్నారు. ప్రముఖ జానపద గాయకుడు జంగిరెడ్డి, ఢీ షో విన్నర్ జానులిరి కళాబృందంచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున పార్టీలు, మతాలు, కులాలకతీతంగా ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాచాల విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి నాయకులు చింతపల్లి సతీష్ గౌడ్, పాండురంగ యాదవ్, గోటూరి రవీందర్, వివి గౌడ్, కొన్నూర్ గూడుషా, దేవర శివ, అంజన్న యాదవ్, మహేందర్ నాయుడు, రాఘవేందర్ గౌడ్, ధర్మేందర్, ఆస్కని రమేష్, అక్కల మల్లేష్ గౌడ్, చెలిమిల్ల రామన్ గౌడ్, యశ్వంత్, శ్రీనివాస్ గౌడ్, రేనట్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు



ఫర్టిలైజర్ షాపును తనిఖీ చేస్తున్న దృశ్యం

**వెల్దండ, మే 27 ప్రభాతవార్త:** రైతులు పంటలు విత్తే సమయంలో రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని వెల్దండ సీఐ విష్ణువర్ధన్ రెడ్డి, కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్, మండల వ్యవసాయ అధికారి శోభారాణిలు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సీడ్స్‌అండ్ ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ షాపులను సీఐ, మార్కెట్ కమిటీ చైర్మన్, ఏఓ శోభారాణిలు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీడ్స్ అండ్ ఫర్టి లైజర్స్ పెస్టిసైడ్స్ షాపు యజమానులు తమ షాపులలో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలని, విత్తనాలు కొన్న రైతులకు తప్పనిసరిగా రశీదులు ఇవ్వాలని, స్టాక్ రిజిస్టర్‌లో స్టాక్ వివరాలు ప్రతిరోజు నమోదు చేయాలని, బ్లాక్ బోర్డ్ పైన విత్తనాల ధరలు, స్టాక్ వివరాలు ప్రతి రోజు నమోదు చేయాలని, రైతులకు విత్తనాలు ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలన్నారు.అదే విధంగా రైతు సేవ కేంద్రం నిర్వాహకులు హర్షవర్ధన్ తమ షాపులోని విత్తనాల వివరాలను అధికారులకు సూచించారు.

# ప్రమాదకరంగా కరెంటు తీగలు



ప్రమాదకరంగా వేలాడుతున్న కరెంటు తీగలు

**కృష్ణ, మే 27 ప్రభాతవార్త :** కృష్ణ మండలం, గుడెబల్లూరు గ్రామంలో వీధి దీపాల స్తంభాలకు కరెంటు తీగలు ప్రమాదకరంగా ఉన్నాయి. గడుగు మారెప్ప అనే ఓ వ్యక్తి ఇంటి పైనుండి వెళ్లే విద్యుత్ తీగల వల్ల కుటుంబమంతా బతుకు జీవుడా అంటూ జీవిస్తున్నది. ఈ కరెంటు తీగల వల్ల పెద్ద ప్రమాదం పొంచి ఉందని అక్కడి స్థానికులు చెబుతున్నారు. విద్యుత్ నిర్వహణలో భాగంగా ప్రతివారం 33 కేవీ విద్యుత్ లైన్లను సిబ్బంది పర్యవేక్షిస్తూ కరెంటు తీగల స్థితిగతులను తెలుసుకోవాల్సి ఉంటుంది. కానీచాలా చోట్ల సిబ్బంది అసలు తీగల వైపే చూడటం లేదన్న విమర్శలు వస్తున్నాయి. పలు బస్తీల్లో విద్యుత్ తీగలు ఇండ్ల సమీపం నుంచి, మరి కొన్ని ఇండ్ల పైనుంచి వెళ్లడంఎప్పటికైనా ముప్పేననిగ్రామస్తులు భయభ్రాంతులకు గురవుతున్నారు. గ్రామంలోని చాలా విద్యుత్ స్తంభాలకు భయంకరంగా వేలాడుతున్న కేబుల్లు కనిపిస్తున్నాయి. వాటిని తమ అవసరాల కోసం కేబుల్ ఆపరేటర్లు, ఇంటర్నెట్ ప్రొవైడర్లు ఏర్పాటు చేసి నిర్వహణ గాలికి వదిలేస్తున్నారు. విద్యుత్ తీగల వల్ల తమకు ప్రమాదం పొంచి ఉందని వాటిని సరిచేయాలని వెళ్లిన బాధితులను సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ఎలక్ట్రిషన్లు విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్నారన్న ఆరోపణలు కూడా వస్తున్నాయి.

## నూతన తహసీల్దార్‌కు సన్మానం

**రాజాపూర్, మే 27 ప్రభాతవార్త :** రాజాపూర్ మండల నూతన తహసిల్దార్‌గా యం.రాధాకృష్ణ మంగళవారం బాధ్యతలు స్వీకరించడంతో మండలంలోని కల్లేపల్లి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ రాములు నాయక్, మాజీ ఎంపీటీసీ సభ్యులు రఘునాయక్ తహసిల్దార్ రాధాకృష్ణను శాలువాతో ఘనంగా సన్మానించి వెల్‌కమ్ చెప్పారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు



ఫర్టిలైజర్ షాపును తనిఖీ చేస్తున్న దృశ్యం

**బాలానగర్, మే 27 ప్రభాతవార్త:** నకిలీ విత్తనాలు, కాలం చెల్లిన విత్తనాలు విక్రయిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ శాఖ అధికారి అనిల్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం బాలానగర్ మండల కేంద్రంలో పాటు మండలంలోని పెద్దరేవల్లి, చిన్నరేవల్లి, హేమాజీపూర్, ఉడిత్యాల గ్రామాలలో స్థానిక ఎస్సై తమ సిబ్బందితో కలిసి విత్తన దుకాణాలను సందర్శించి దుకాణాలలోని విత్తనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విత్తనాలు కొనుగోలు చేసిన ప్రతి రైతుకు విధిగా రసీదు ఇవ్వాలని అన్నారు. విత్తనాల నిలువ విక్రయాలకు సంబంధించిన సమాచారం స్టాక్ రిజిస్టర్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. అలాగే బీటీ త్రీ విత్తనాలను విక్రయించరాదని హెచ్చరించారు.

## నేడు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**మక్తల్, మే27 ప్రభాతవార్త:** మక్తల్ పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు బుధవారం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేయనున్నట్లు మక్తల్ తహసిల్దార్ సతీష్ కుమార్ తెలిపారు. ఉదయం 11 గం.లకు స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో మొత్తం 105మంది లబ్ధిదారులకు స్థానిక ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## రాజాపూర్ నూతన తహసీల్దార్‌గా రాధాకృష్ణ

**రాజాపూర్, మే 27 ప్రభాతవార్త:** రాజాపూర్ మండల నూతన తహసిల్దార్‌గా యం. రాధాకృష్ణ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో తహసిల్దారుగా విధులు నిర్వహించిన విద్యాసాగర్‌రెడ్డి బదిలీపై మహమ్మదాబాద్‌కు వెళ్లారు. ఆయన స్థానంలో జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న రాధాకృష్ణ బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన తహసిల్దార్ రాధాకృష్ణకు కార్యాలయ సిబ్బంది, పలు పార్టీల నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నూతన తహసిల్దార్ మాట్లాడుతూ అన్నిపార్టీల నాయకులు, మండల ప్రజల సమన్వయంతో మండల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

## కేటీఆర్‌కు జ్ఞానం ప్రసాదించాలని గాంధీజీకి వినతి



గాంధీజీకి వినతి పత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**పెబ్బేరు, మే 27 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిపై నిన్న బిఆర్ఎస్ భవన్‌లో మాజీ మంత్రి కేటీఆర్ మతి భ్రమించి మాట్లాడుతున్న తీరుకు నిరసనగా మంగళవారం పెబ్బేరు మున్సిపాలిటీలో పట్టణం, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అహింస అనే ఆయుధం ద్వారా ఇండియాకు స్వాతంత్ర్యాన్ని సాధించిన మీరు మిమ్మలను మీ సిద్ధాంతాలను ఆశయాలుగా తీసుకొని కేటీఆర్‌కు తగిన బుద్ధి జ్ఞానం కల్పించాలని మరొకసారి కాంగ్రెస్ నాయకులను విస్మరించరాదని కోరుకుంటూ గాంధీ విగ్రహానికి వినతిపత్రాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బ్లాక్ అండ్ వైస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర, పట్టణ అధ్యక్షులు వెంకటరమణ యాదవ్, నాయకులు దయాకర్‌రెడ్డి, యుగంధర్ రెడ్డి, గంధం రాజశేఖర్, తిమ్మన్నగారి రాములు, వెంకటయ్య గౌడ్,అక్కమ్మ,రామన్ గౌడ్, రణధీర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వెల్కిచర్లను ఎస్సీ రిజర్వుడ్ చేయాలని ఎమ్మార్వోకు వినతి



భూత్పూర్ ఎమ్మార్వో కిషన్ నాయక్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న వెల్కిచర్ల దళిత సంఘాల సభ్యులు

**భూత్పూర్,మే 27,ప్రభాతవార్త:** భూత్పూర్ మండలంలోని వెల్కిచర్ల గ్రామాన్ని రానున్న సర్పంచు ఎన్నికలకు ఎస్సీ రిజర్వు చేయాలని గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్,దళిత సంఘం నాయకులు,సభ్యులు మంగళవారం భూత్పూర్ మండల రెవెన్యూ అధికారి కిషన్‌నాయక్‌కు వినతిపత్రం సమర్పించారు.ఎమ్మార్వోగా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన కిషన్‌నాయక్‌ను శాలువలు,పూలమాలలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ యాదయ్య,కుమ్మెర కృష్ణయ్య,మిద్దె చెన్నయ్య,దేవరకొండ పెద్ద భీమన్న,గుమ్మడి బాల్‌నాగయ్య,మిద్దె నాగన్న పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయంలో అన్నదానం

**నారాయణపేట టౌన్,మే 27 ప్రభాత వార్త :** నారాయణపేట పట్టణం యాద్గిర్ రోడ్ అయ్యప్ప స్వామి దేవాలయంలో అమావాస్య సందర్భంగా మంగళవారం పూజలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయకమిటి ఆధ్వర్యంలో స్వామి వారి మూల విరాట్ విగ్రహానికి మహా అభిషేకం పుష్పాలంకరణ, నైవేద్యం, భక్తులకు అన్నదానం నిర్వహించారు. మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. అదేవిధంగా కళబెళ గుండె బసవేశ్వర స్వామి దేవాలయంలో సైతం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి రుద్రాభిషేకం దిల్వార్చన శాశ్వత రుద్రాభిషేకం అష్టోత్తర పూజలు నైవేద్యం మహా మంగళహారతి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు తదితరులు ఉన్నారు.

